క్లుప్తంగా

అంకమ్మతల్లికి ప్రత్యేక పూజలు



దాచేపల్లి : వీర్ల అంకమ్మతల్లి కొలుపుల తిరునాళ్ల సందర్భంగా శుక్రవారం పూజ కార్యక్రమాలు జరిగాయి. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరణ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అమ్మవారి ప్రసాదాన్ని భక్తులకు అందించారు. కమిషనర్ అనిశెట్టి శ్రీవిద్య, నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య, జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు బుర్రి విజయ్‌కుమార్‌రెడ్డి, మందపాటి రమేష్‌రెడ్డి, వైస్ ఎంపీపీ తండా అబ్దుల్‌సత్తార్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కోట కృష్ణ, ఎంపీటీసీ ఆకూరి వీరారెడ్డి, పార్టీ మాజీ మండల కన్వీనర్ షేక్ జాకీర్‌హుస్సేన్, నాయకులు కుందురు తిరుపతిరెడ్డి, నాళం శ్రీనివాసరావు, వేముల శ్రీహరి, ఐనాల శ్రీరాములు, జక్కా అశోక్ తదితరులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంను ప్రారంభించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు కొప్పుల గిరి, నరేష్, అనిశెట్టి శ్రీనివాసరావు, కుమార్, దిలిప్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశంసాపత్రం అందుకున్న కార్యదర్శి శ్రీనివాసరావు

దాచేపల్లి : నడికుడి వ్యవసాయ మార్కెట్‌యార్డు కార్యదర్శి సూరే శ్రీనివాసరావును ప్రశంసాపత్రంతో ఉన్నతాధికారులు శుక్రవారం సత్కరించారు. 2022–23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఈ మార్కెట్‌యార్డు ద్వారా రూ.6.50 కోట్ల ఫీజు వసూళ్లను ప్రభుత్వం లక్ష్యంగా విధిస్తే రూ.6.80 కోట్లు వసూలు చేసి రాష్ట్రస్థాయిలో 5వ స్థానంలో, పల్నాడు జిల్లాలో మొదటిస్థానంలో నిలిచారు. దీంతో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కమిషనర్ రాహుల్‌పాండే కార్యదర్శి శ్రీనివాసరావుకు ప్రశంసా పత్రం అందజేసి అభినందించారు. ఉన్నతాధికారులు ఇచ్చిన అభినందనలతో రానున్న రోజుల్లో మరింతగా ఫీజులు వసూలు చేసి ప్రభుత్వంకు ఆదాయం సమకూర్చేందుకు పనిచేస్తానని శ్రీనివాసరావు చెప్పారు. ప్రశంసాపత్రం అందుకున్న కార్యదర్శి శ్రీనివాసరావును మార్కెట్ యార్డు చైర్మన్ కలకండ ఆంద్రయ్య, సూపర్‌వైజర్లు వెంగయ్య, సాంబశివరావు, కార్యాలయం సిబ్బంది అభినందించారు.

30న కంటి వైద్య శిబిరం

రెంటచింతల: రెంటచింతలలోని వైఆర్ఎస్ ఉన్నత పాఠశాలలో శంకర కంటి ఆస్పత్రి పెద కాకానివారి ఆధ్వర్యంలో ఈ నెల 30న ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గుండా జనార్దన్‌రావు తెలిపారు. శుక్రవారం రెంటచింతలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇక్కడ వైద్యశిబిరంలో పరీక్షల అనంతరం కంటి శస్త్ర చికిత్సలు అవసరమైనవారిని శంకర కంటి ఆస్పత్రికి తీసుకువెళ్లి ఉచితంగా ఆపరేషన్ చేయడంతోపాటు భోజన సదుపాయం కూడా కల్పిస్తారన్నారు. ఈ శిబిరంలో గుంటూరు, పల్నాడు జిల్లాల వాసులు మాత్రమే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వైద్యశిబిరానికి వచ్చేవారు వారి ఓటర్,ఆధార్, రేషన్‌కార్డు జిరాక్స్‌లతో పాటు ఫోన్ నెంబర్ తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. పూర్తి వివరాలకు : 986625589, 9849116225 నెంబర్లను సంప్రదించాలని ఆయనకోరారు. సమావేశంలో నాళం పెదబాబు, యేచూరి వెంకటసైదయ్య, గుండా సుబ్బారావు, నాళం నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



ఉపాధ్యాయ, ఉపాధ్యాయినిలను సన్మానిస్తున్న ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

మాచర్ల: రాష్ట్రంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి సీఎం జగన్ చొరవ చూపుతున్నారని, చిన్న చిన్న సమస్యలున్నా పెద్ద మనసుతో అర్థం చేసుకోవాలని ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం రాత్రి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్‌టియు) ఆధ్వర్యంలో 10 మంది ఉత్తమ ఉపాధ్యాయ, ఉపాధ్యాయినిలకు సత్కరించారు. ఈ సందర్భంగా పీఆర్కే మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తానన్నారు. స్థానికంగా ఏ సమస్య వచ్చినా ఉపాధ్యాయులకు అందుబాటులో ఉంటానన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు రామిరెడ్డి, చంద్రజిత్ యాదవ్‌ల ఆధ్వర్యంలో దేవరాజ్, నాగరాజ కుమారి, అన్వర్ ఖాన్, నరసింహారావు, జి పద్మ, ఎ రమేష్, నళిని, శాస్త్రి తదితరులను సత్కరించారు. కార్యక్రమంలో జాన్, ఎంఈఓ అల్లి సురేష్, కొమ్ము సురేష్, రాజశేఖర్, నజీర్ అహ్మద్, సిలార్ తదితరులున్నారు.

రైతు శ్రేయస్సే వేద సీడ్స్ లక్ష్యం

వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ధర్మచరణ్



ఎడ్లబలప్రదర్శన పోటీలను ప్రారంభిస్తున్న వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ధర్మచరణ్

దాచేపల్లి : పశు సంపదను కాపాడుకొవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మచరణ్ అన్నారు. స్థానిక శ్రీ వీర్ల అంకమ్మతల్లి కొలుపుల తిరునాళ్ల సందర్భంగా అమ్మవారిని శుక్రవారం ఆయన దర్శించుకుని ప్రత్యేకంగా పూజలు చేశారు. అనంతరం రెండు రాష్ట్రాల స్థాయిలో జరుగుతున్న ఎడ్ల బలప్రదర్శన పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ధర్మచరణ్ మాట్లాడుతూ..గతంతో పొల్చుకుంటే ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో పశు పెంపకం బాగా తగ్గిందని, పశు పెంపకం కొందరికి శిరోభారంగా మారిందని, దీనికి సరిమైన పశుగ్రాసం అందుబాటులో లేకపోవటమేనని ఆయన తెలిపారు. పశు పెంపకం తగ్గిపోవడం వల్ల పాల పదార్థాల ధరలు సామాన్యులకు అందడం లేదని, పశు సంపదను పెంచేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ధర్మచరణ్ అన్నారు. హైబ్రిడ్ పత్తి విత్తనాలతో అధిక దిగుబడులు సాధించవచ్చునని ఆయన చెప్పారు. 2022 ఖరీఫ్ సీజన్‌లో వేదసీడ్స్ వారి హైబ్రిడ్ పత్తి విత్తనాలైన ప్లాటినం బిజి2 విత్తనాలను 1.60 ఎకరాల్లో సాగు చేసి అత్యధికంగా 27 క్వింటాల దిగుబడి వచ్చిందని ధర్మచరణ్ తెలియజేశారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య, న్యూరో సర్జన్ డాక్టర్ చిట్టెం లక్ష్మణ్, కొప్పుల గిరి, ద్రోణాదుల అంకారావు, అనిశెట్టి శ్రీనివాసరావు, కురాకుల దిలిప్ తదితరులు పాల్గొన్నారు. ఎడ్ల బలప్రదర్శన పోటీలకు న్యాయ నిర్ణేతగా వ్యవహరిస్తున్న గుడా శ్రీనివాసరావును సన్మానించారు.

ఏపీ టూరిజం చైర్మన్‌ను కలిసిన ఉద్యోగులు



ఏపీ టూరిజం చైర్మన్ శివప్రసాద్‌రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న ఉద్యోగ సంఘ నాయకులు

విజయపురిసౌత్: స్థానిక ఏపీ టూరిజం ఉద్యోగుల సంఘం నాయకులు శుక్రవారం విజయవాడలోని ఏపీ టూరిజం కార్యాలయంలో చైర్మన్ అరిమండ శివ ప్రసాద్‌రెడ్డి, టూరిజం ఎండీ కన్నబాబును కలిసి ఉద్యోగుల సమస్యలపై వినతి పత్రం అందజేశారు. గత 20సంవత్సరాలుగా ఏపీ టూరిజంలో కాంట్రాక్టు మ్యాన్ పవర్‌లో పనిచేస్తున్న సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించి, ప్రమోషన్‌లు ఇవ్వాలని కోరారు. అదే విధంగా ఉద్యోగులకు బస్ పాస్‌ను రెన్యువల్ చేయాలన్నారు. చైర్మన్ శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ వచ్చే బోర్డు మీటింగ్‌లో ఉద్యోగుల డిమాండ్‌ను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. టూరిజం ఉద్యోగులు పర్యాటక శాఖ అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో టూరిజం ఉద్యోగుల సంఘం ప్రెసిడెంట్ గంగరాజు, జనరల్ సెక్రటరి పులుసు వీరారెడ్డి, బాబురావు, అంజల్‌రావు, నాగుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పేటసన్నెగండ్లలో.. మా భవిష్యత్తు నువ్వే జగనన్న



పేటసన్నెగండ్లలో పర్యటిస్తున్న కొంగర, పార్టీ నాయకులు

కారెంపూడి: పేదల జీవనం సవ్యంగా సాగేందుకు వారికి ఏ ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం అన్ని రకాల సంక్షేమ పథకాలను అమలు చేసిందని వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు కొంగర సుబ్రమణ్యం చెప్పారు. మండలంలోని పేటసన్నెగండ్ల గ్రామంలో శుక్రవారం జరిగిన మా భవిష్యత్తు నువ్వే జగన్ కార్యక్రమంలో గ్రామ సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, గృహసారథులతో పాటుగా వైఎస్సార్ సీపీ నాయకులు కూడా పాల్గొన్నారు. గ్రామంలో గడప గడపకు వారు పర్యటించారు. గ్రామ ప్రజల నుంచి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల పట్ల వారి స్పందనను అడిగి తెలుసుకున్నారు. ఈ సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలని ప్రజలు ఆకాంక్ష వ్యక్తం చేశారు. అందుకు మీరు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతుగా నిలివాలని పార్టీ నాయకులు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఉన్నం ఆదిశేషగిరిరావు, గాడిపర్తి పూర్ణయ్య, వెన్నపూసల బుల్లెబ్బాయి, మాచర్ల ఏడుకొండలు, మామిడి శేఖర్, అన్నారావు తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉంటే మిరియాల గ్రామంలో కూడా శుక్రవారం మా భవిష్యత్తు నువ్వే జగనన్న కార్యక్రమం కొనసాగింది.

కష్టపడి పనిచేసిన వారికి పార్టీలో ప్రాధాన్యం



ప్రభుత్వ విప్ పీఆర్కేని సన్మానిస్తున్న కండ్లకుంట సొసైటీ అధ్యక్షుడు తాడికొండ పుల్లారెడ్డి

వెల్దుర్తి: మండలంలోని పట్లవీడు గ్రామానికి చెందిన తాడికొండ పుల్లారెడ్డి కండ్లకుంట సొసైటీ అధ్యక్షుడుగా ఎంపిక అయ్యాడు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. పట్లవీడు గ్రామానికి చెందిన పుల్లారెడ్డి మొదట నుంచి వైఎస్సార్ సీపీలో ఉంటూ పీఆర్కేకు మద్దతుదారుడుగా ఉన్నాడు. పుల్లారెడ్డిని కండ్లకుంట సొసైటీ అధ్యక్షుడుగా ఎంపిక చేశారు. అందుకు కృతజ్ఞతగా పుల్లారెడ్డి తో పాటు మాజీ సర్పంచ్‌లు కోనుగుంట శ్రీనివాసరెడ్డి, గుండెబోయిన నాగేశ్వరరావు, కండ్లకుంట సొసైటీ కార్యదర్శి ఈడె బోయిన వెంకటేశ్వర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు అమరలింగం, జి మల్లిఖార్జునరెడ్డి, మణికంఠారెడ్డి, చౌడయ్యతో పాటు పలువురు ప్రభుత్వ విప్ పీఆర్కేకు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా పీఆర్కే మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పనిచేస్తే పదవులు వాటంతట అవే వస్తాయన్నారు. రైతులకు అందుబాటులో ఉండి వారికి కావాల్సిన ఎరువులు, పురుగుమందులు, బ్యాంకు ఋణాలు ఇప్పించాలన్నారు. అనంతరం నూతనంగా ఎంపికైన పుల్లారెడ్డిని అభినందించారు.

పౌష్టికాహారాన్ని సక్రమంగా పంపిణీ చేయాలి

ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి



మాట్లాడుతున్న ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్

కారెంపూడి: చిన్నారులు గర్భిణులు బాలింతలకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని అంగన్‌వాడీ టీచర్లు ఖచ్చితంగా సక్రమంగా అందరికి పంపిణీ చేయాల్సిందేనని, అందడం లేదని ఎవరైనా ఫిర్యాదు చేస్తే సంబంధిత అంగన్‌వాడీలపై చర్యలకు సిఫార్సు చేయాల్సి వస్తుందని తహసీల్దార్ జె శ్రీనివాస్ యాదవ్, ఎంపీడీఓ జి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. స్థానిక డీడబ్లూలోని అంగన్‌వాడీ భవనంలో కారెంపూడి సెక్టార్ సమావేశాన్ని అధికారులు శుక్రవారం నిర్వహించారు. రక్తహీనత ఉన్న పిల్లలను గుర్తించి దాని నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అందుకోసం ఏయే పౌష్టికాహార పదార్థాలు అందిస్తున్నారనేది స్పష్టంగా రికార్డుల్లో నమోదు చేయాలని 6,7 నెలల కాలంలోనే ఈ అనారోగ్య సమస్యను నివారించాలని అధికారులు ఆదేశించారు. అలాగే గర్భిణుల్లో కూడా రక్తహీనత లేకుండా వైద్యుల సూచనల మేరకు ఆహారాన్ని అందించాలన్నారు. బరువు తక్కువగా ఉన్న పిల్లల విషయంలో టీచర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వారు బరువు పెరిగే విధంగా పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం ఇతర ఆహార పదార్థాలను అందరికి సక్రమంగా పంపిణీ చేయాలని, పంపిణీ చేయగా మిగిలిన వాటి నిల్వలను స్టాక్ రిజిష్టర్లలో పక్కాగా నమోదు చేయాలన్నారు. చిన్నారుల భవిష్యత్తు దృష్ట్యా వారికి మంచి పౌష్టికాహారం అందించి వారు ఆరోగ్యవంతమైన పిల్లలుగా ఎదిగి పాఠశాలలో చదవుకునేందుకు ఆసక్తి చూపే విధంగా వారిని తీర్చిదిద్దాలని అధికారులు ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఈ విషయమై ప్రత్యేక శ్రద్ధతో దృష్టిసారించారని అందరూ సవ్యంగా విధులు నిర్వహించాలని తహసీల్దార్, ఎంపీడీఓలు ఆదేశించారు. సమావేశంలో ఎంపీడీఓ జి శ్రీనివాసరెడ్డి, పంచాయతీ కార్యదర్శి కాసిన్యానాయక్, మహిళా పోలీసులు అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

క్రీడా సంబరాలను విజయవంతం చేయండి

వైద్యుడు చల్లగుండ్ల శ్రీనివాస్



మాట్లాడుతున్న చల్లగుండ్ల చారిటబుల్ ట్రస్టు నిర్వాహకుడు శ్రీనివాస్

గురజాల : ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని గురజాలలో క్రీడా సంబరాలు నిర్వహించడం జరుగుతుందని చల్లగుండ్ల చారిటబుల్ ట్రస్టు నిర్వాహకుడు వైద్యుడు చల్లగుండ్ల శ్రీనివాస్ తెలిపారు. చల్లగుండ్ల గార్డెన్‌లో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 1వ తేదీ నుంచి స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో పల్నాడు ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్, విఎంఏఎస్ క్లబ్ నందు మే 12,13 తేదీల్లో కబడ్డీ పోటీలు , మే 15, 16 తేదీల్లో వాలీబాల్ పోటీలు , మే 20, 21 తేదీల్లో షటిల్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రీడా పోటీల్లో క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.అదే విదంగా కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చల్లగుండ్ల నాగేశ్వరరావు, బండారు చిరంజీవి, సైదులు తదితరులున్నారు.

ఉర్దూ అభివృద్ధికి కృషి చేయాలి

ఏపీ రాష్ట్ర ఉర్దూ అకాడమి డైరెక్టర్ అయూబ్ హుస్సేన్



తనిఖీ చేస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉర్దు అకాడమి డైరెక్టర్ ఎస్. అయూబ్ హుస్సేన్

పిడుగురాళ్ల: ఉర్దూ అభివృద్ధికి కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉర్దూ అకాడమి డైరెక్టర్ ఎస్. అయూబ్ హుస్సేన్ అన్నారు. పట్టణంలోని మాచర్ల బస్టాండ్ వద్ద ఉన్న ఉర్దూ అకాడమి డైరెక్టర్ ఎస్. అయూబ్ హుస్సేన్ తనిఖీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ముస్లిం మైనార్టీ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ఉర్దూ అకాడమిని, కంప్యూటర్ కోచింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సెంటర్ అభివృద్ధికి ముస్లిం మైనర్టీ విద్యార్థులు సహకరించాలని సూచించారు. లైబ్రరిని పట్టణంలో ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో లైబ్రరి ఇన్‌చార్జి షేక్ జిలానీ, కంప్యూటర్ ఇంచార్జి షేక్‌జానిమియా, ముస్లిం మత పెద్దలు తదితరులు ఉన్నారు.

ప్రజలకు సత్వర సేవలు అందించాలి

మాచవరం: ప్రభుత్వ సంక్షేమ పథకాలు, గ్రామ సచివాలయాల ద్వారా అందించే సేవల కోసం వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి, ప్రజలకు సత్వర సేవలు అందేలా చూడాలని డీఎల్‌డీఓ గబ్రూ నాయక్ అన్నారు. మండలంలోని పిన్నెల్లి గ్రామ సచివాలయాలను ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. పలు రికార్డులను పరిశీలించారు. సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వేస్ట్ మేనేజ్‌మెంట్ షెడ్‌ను, ఎస్సీ కాలనీలో కమ్యూనిటీ హాలును సందర్శించారు. కమ్యూనిటీ హాలులో లైబ్రరీ ఏర్పాటుకు వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సచివాలయ సిబ్బందికి తగు సూచనలు, సలహాలు తెలియజేశారు. ఆయన వెంట ఎంపీడీఓ వై.రాజగోపాల్, కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, పుండరీనాథ్ , సిబ్బంది ఉన్నారు.

మధుబాబు సేవలు అభినందనీయం



మాచర్ల: వృత్తికి అంకితమై ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ అనేక లోక్ అదాలత్ ల ద్వారా న్యాయవ్యవస్థ పై ప్రజలకు అవగాహన పెంపొందించిన వ్యక్తి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సి మధుబాబు అన్నారు. బదిలీ పై వెళ్తున్న జడ్జి మధుబాబును శుక్రవారం అడిషినల్ జడ్జి శారదాదేవి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శీలం వెంకటేశ్వర్లు, సీనియర్ న్యాయవాదుల ఆధ్వర్యంలో వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ మూడు సంవత్సరాలుగా అనేక కేసులు పరిష్కరించిన మధుబాబును అభినందనలు సత్కరించారు. కార్యక్రమంలో రంగారావు, కెనడి, జల్లా నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, గౌస్‌పాషా, బాబురావు, గాలీబ్, ఎపిజి వెంకటేశ్వరరావు(జివి), ఉప్పు లక్ష్మినారాయణ తదితరులున్నారు.

మజ్జిగ చలివేంద్రాన్ని ఉపయోగించుకోండి

పిడుగురాళ్ల: వేసవి తాపాన్ని తీర్చేందుకు మజ్జిగ చలివేంద్రాన్ని ఉపయోగించుకోవాలని మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్ము ముక్కంటి, షేక్ జైలాబ్దిన్‌లు అన్నారు. పట్టణంలోని శ్రీ దత్త సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ఆధ్వర్యంలో మినరల్ వాటర్, మజ్జిగ చలివేంద్రాన్ని ఆయన రెండవ రోజు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పాదాచారులు ఎండ తీవ్రంగా కాస్తున్న తరుణంలో హాస్పటల్ వద్ద ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ గార్లపాటి కృష్ణకాంత్, కౌన్సిలర్లు కె. శ్రీనివాసరావు, వైద్యులు వేణుగోపాలరావు, మహేశ్వరరావు, మేనేజర్ కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

పన్నులు చెల్లించేందుకు ఆదివారం కూడా కౌంటర్లు

వినుకొండ(నూజెండ్ల): పన్నులు వసూలుకు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆదివారం కూడా ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాసులు తెలిపారు. ఆయన మాట్లాడుతూ 2023–24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇంటి పన్నులు, ఖాళీ స్థలాల పన్నులు 30వ తేదీ లోగా ఏకమొత్తంలో చెల్లించినట్లయితే 5 శాతం రాయితీని ప్రభుత్వం కల్పించినట్లు చెప్పారు.

ఘనంగా న్యాయవాద దినోత్సవం



న్యాయవాదిని సత్కరిస్తున్న సభ్యులు

మాచర్ల: పట్టణంలోని వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా సీనియర్ న్యాయవాది జల్లా నాగేశ్వరరావును శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఓరుగంటి చెన్నకేశవరావు, వ్యవస్థాపక అధ్యక్షుడు తిరివీధి వెంకట నాగేశ్వరరావు మాట్లాడుతూ న్యాయవాది వృత్తి ఎంతో బాధ్యతాయుతమైందన్నారు. న్యాయవాద వృత్తిలో అన్ని విధాల కక్షిదారులకు ఉత్తమ సేవలందిస్తున్న నాగేశ్వరరావును అభినందించి సత్కరించారు. కార్యక్రమంలో జోన్ చైర్మన్ మేడం నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పందిరి నరసింహారావు, జాయింట్ సెక్రెటరీ బచ్చు రాజకుమార్, చుండూరు సత్యనారాయణ, బత్తుల బాస్కర్ తదితరులున్నారు.

ఘర్షణలో ఇరువురికి గాయాలు

మాచర్ల రూరల్: ఇరువర్గాలకు చెందిన వ్యక్తుల ఘర్షణలో ఇరువురికి స్వల్పగాయాలైన ఘటన మండలంలోని కంభంపాడు గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు గ్రామానికి చెందిన చంద్రారెడ్డి, భాస్కర్‌రెడ్డి, నాగిరెడ్డిలకు చెందిన చిన్న వివాదంలో జరిగిన ఘర్షణలో ఇరువురు ఒకరి పై నొకరు దాడి చేసుకున్నారు. ఈ సంఘటనలో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న రూరల్ ఎస్ఐ రాజశేఖర్ గ్రామానికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఇరువురు పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఘనంగా ఈదమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం

రొంపిచర్ల: స్థానిక ఈదమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక చెరువుకట్ట సెంటర్లో ఉన్న ఈ ఆలయంలోని అమ్మవారిని ప్రత్యేకంగా, అందంగా అలంకరించి విశేష, సహస్రనామ, కుంకుమార్చన, అలంకరణ పూజలు చేశారు. ఆలయ ఆవరణలో భజనా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో అన్నదాన నిర్వహించారు.

ఘనంగా లక్ష్మీతిరుపతమ్మ అమ్మవారి తిరునాళ్ల

వినుకొండ(నూజెండ్ల): వినుకొండ రూరల్ మండలంలోని నరగాయపాలెంలోని లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి తిరునాళ్ల శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు, అ భిషేకాలు చేపట్టారు. మహిళలు పొంగళ్ల పొంగించి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

ఏసీబీ అధికారుల హల్‌చల్‌తో గుండెల్లో హడల్

పిడుగురాళ్ల: పట్టణంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఏసీబీ అధికారుల మెరుపు దాడులు ఎప్పుడు జరుగుతాయోనని స్థానిక అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఏసీబీ అధికారులు పలు జిల్లాల్లోని రిజిస్ట్రేషన్, తహసీల్దార్ కార్యాలయాలపై మెరుపు దాడులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే పిడుగురాళ్ల పట్టణంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయం సిబ్బంది, అలాగే రెవెన్యూ కార్యాలయ సిబ్బంది ఏ క్షణంలో ఏసీబీ అధికారులు దాడులు చేస్తారోనని అధికారులు హడలెత్తుతున్నారు. ఈక్రమంలోనే పిడుగురాళ్ల సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో శుక్రవారం మధ్యాహ్నం నుంచి అధికారులు లేకపోవడంతో కార్యాలయంలో వెలవెలబోయింది. ఈ క్రమంలోనే గురువారం నాడు రిజిస్ట్రేషన్‌లు జరగకపోవడంతో డాక్యుమెంట్ రైటర్లు అందరు శుక్రవారం ఉదయానే నిన్న సిద్ధం చేసి ఉంచిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌లు అన్ని శుక్రవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు రిజిస్ట్రేషన్‌లు హడావుడిగా చేసి మధ్యాహ్నం నుంచి రిజిస్టర్ సెలవులు పెట్టి వెళ్లడంతో ఏసీబీ అధికారుల దాడులకు ఎక్కడ జరుగుతాయోనని అధికారులు సెలవులు పెడుతున్నట్లుగా స్థానికులు చెబుతున్నారు. గతంలో పలు మార్లు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో దాడులు జరిగిన ఘటనలు ఉన్నాయి. అందుకే ఏ సమయంలోనైనా సబ్ రిజిస్టర్ కార్యాలయానికి ఏబీసీ అధికారులు దాడులు నిర్వహిస్తారెమోనని అధికారులు హడలెత్తుతున్నారు. ఈ క్రమంలోనే డాక్యుమెంట్ రైటర్లను కూడా రావద్దని అధికారులు తెలుపుతున్నట్లు సమాచారం.

నేడు పురపాలక సంఘం సమావేశం

మాచర్ల: పురపాలక సంఘ అత్యవసర సమావేశాన్ని శనివారం ఉదయం 11.30గం''లకు మున్సిపల్ కౌన్సిల్ హాలులో నిర్వహించనున్నట్లు మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, కమిషనర్ ఈవి రమణబాబులు తెలిపారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ మొత్తం 13 అంశాలను చర్చించనున్నట్లు తెలిపారు. అభివృద్ధికి సంబంధించి సీసీరోడ్లు, డ్రైనేజి, తూర్పు బావి వద్ద వాటర్ ప్లాంట్ అభివృద్ధి, 1 నుంచి 15 వార్డు వరకు 4వేల లీటర్ల సామర్థ్యం గల ట్రాక్టర్‌ను లీజు పై తీసుకోవడం వివిధ అంశాలకు సంబంధించి సమావేశంలో మాట్లాడి ఆమోదించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి వైఎస్ చైర్మన్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, పురపాలక అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.

ధనలక్ష్మీ అలంకరణలో వాసవీ అమ్మవారు



పిడుగురాళ్ల: పట్టణంలోని జానపాడు రోడ్డులో గల వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జన్మదినాన్ని పురస్కరించుకుని దేవి నవరాత్రులు నిర్వహిస్తున్నారు. శుక్రవారం అమ్మవారు భక్తులకు రూ. 21 లక్షలతో ధనలక్ష్మీగా దర్శనమిచ్చింది. ఆర్యవైశ్య మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు ఆలయ పూజారి తీర్థప్రసాదాలను అందజేశారు.